JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 2. సంచిక 100 26 మంగళవారం నవంబర్ 2024 ఎడిటర్ గుంటపల్లి స్వామి WWW.TIMESENEWS.COM పేజీలు: 12 రూ.5

# ఆర్టిజన్లను పర్మినెంట్ చేస్తారా? లేదా?

## వారితో వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తారా?

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణవ్యాప్తంగా దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు 18 ఏళ్లుగా చాలీచాలని వేతనంతో బతుకీడుస్తున్నారని పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడంతోపాటు విద్యుత్ సంస్థలో విలీనం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. "ఏదో ఒకరోజు పర్మినెంట్ అవుతామనే ఆశతో చావలేక బతకలేక బతుకీడుస్తున్నాం. చాలీచాలని జీతంతో ఓవర్ టైం పనిచేస్తున్నాం. ఉద్యోగ భద్రత లేక మానసిక క్షోభను అనుభవిస్తున్నాం. మానవతా ధృక్పథంతో ఆలోచించి మీరైనా సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయండి"అని వేడుకున్నారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ ఆర్టిజన్ల డిమాండ్ న్యాయమైనదేనన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. అందుకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసి కొత్త ఫ్యాక్టరీ చట్టం 1946 స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ను విద్యుత్ సంస్థ తెరపైకి తెచ్చి ఆర్టిజన్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మార్చడం ఎంతవరకు సమంసజమని ప్రశ్నించారు. స్టాండింగ్ సర్వీస్ రూల్స్ ప్రకారం 8 గంటల డ్యూటీ, వారాంతపు సెలవు ఇవ్వకుండా అదనపు వేతనం చెల్లించకుండా ఓవర్ టైం పనిచేయిస్తూ శ్రమ దోపిడీ చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఆర్టిజన్ల విద్యార్హతల మేరకు రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆర్టిజన్లతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

జనసైన్యం సిటి



# ప్రైవేట్ ఆస్పత్రిలో అర్హత లేని వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

## డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి.

జనసైన్యం సిటి



ప్రైవేట్ ఆస్పత్రిలో అర్హత లేని వారు వైద్య చికిత్స అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి గారికి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో అర్హత లేని వైద్యులు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పి వైద్యులుగా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ వివిధ రకాల రక్తపరీక్షలు సిటీ స్కాన్ ఎమ్మారై స్కాన్లు చేయిస్తూ ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్న ఆసుపత్రి అర్హత లేని వైద్యులను గుర్తించి శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ 2019 తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రూల్స్ 2013 టి ఎం పి ఆర్ యాక్ట్ 1968 ప్రకారం అర్హత లేకుండా క్లినిక్లు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ కౌన్సిల్ స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఎన్ఎంసి 2013 2019 లో సెక్షన్ 34 రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ కాకుండా మరెవరు మెడిసిన్ ప్రాక్టీస్ చేయడం నిషేధం నిబంధనలు ఉల్లంఘించిన వారికి జైలు శిక్ష ఐదు లక్షల వరకు జరి మన విధించాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కానీ ఆ నిబంధనకు విరుద్ధంగా డబ్బులు వ్యాపార దృక్పథంతో అర్హత లేని వైద్యులు ఆస్పత్రులు నెలకొల్పి భృణ హత్యలు వివిధ స్కాన్లు పేరుతో లక్షల్లో దోపిడీ చేస్తున్నా కానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే జిల్లా వైద్యాధికారులు నిజనిర్ధారణ కమిటీ పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తే ఇలాంటి సంఘటనలను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఇప్పటికైనా నిజం నిర్ధారణ కమిటీ పెట్టి నిబంధనలను పాటించని ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేని ఆస్పత్రులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు


# రోడ్డుపైనే లంచం

జనసైన్యం సిటి



జిల్లాలో వరుసగా జరుగుతున్న ఏసీబీ అధికారుల దాడులు సంచనాలు సృష్టిస్తున్నాయి. అంతర్గం తాసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడులు మరువకముందే పెద్దపల్లి పట్టణంలో మరో అధికారి ఏసీబీ అధికారులకు చిక్కడం చర్చనీయాంశంగా మారుతుంది. వివరాల్లోకి వెళ్తే..ఎస్సారెస్పీ నీటిపారుదుల శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నర్సింగరావు కాంట్రాక్టర్ వద్ద నుండి 20,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. కాంట్రాక్టర్ వద్ద రోడ్డుపైన డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తన సిబ్బందితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆఫీసుకు తీసుకువచ్చి విచారిస్తున్నారు.






## సంక్షేమ, గురుకులాలపై నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలకు ఆటంకం కలుగుతుందని ఫీజు బకాయిల విడుదల లేక రాష్ట్రంలో కళాశాలలు బంద్ చేసిన ప్రభుత్వం స్పందించకుండా మౌనంగా ఉంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని,రాష్ట్రంలో సంక్షేమ, గురుకులాల హాస్టళ్ళలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ లు జరుగుతూ విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,ఎన్నికల్లో విద్యార్థులకు ఇస్తామని చెప్పిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్టాప్ లు సంవత్సరం కావస్తున్న ఇంకెప్పుడు ఇస్తారని, ప్రభుత్వంకు ప్రజా విజయోత్సవాలపై ఉన్న దృష్టి విద్యార్థుల ఫీజు బకాయిల విడుదల పై లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ విద్యారంగాన్ని విస్మరించినదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గెలిపిస్తే ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం కావస్తున్న ఇప్పటికి వాటి ఉసే లేదని విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ , ఇంటింటికి ఇంటర్నెట్, విద్యార్థులకు విద్యార్థులు 5లక్షల భరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పటికి ఇవ్వలేదని , రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల లేకపోవడం మూలంగా విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఏ విధమైన ఇబ్బందులు పడుతఉన్నారో అదేవిధంగా ప్రైవేట్ బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో కళాశాలలను నిర్వహణ చేయలేమని దీంతో గత అయిదురోజుల నుండి డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ నిర్వహించడం వల్ల సెమిస్టర్ పరీక్షలు వాయిదా పడ్డాయని దీని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్తుపై పడుతుందని ఫీజు బకాయిల పట్ల మొండి నిర్లక్ష్యాన్ని వీడాలని రేవంత్ రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఫీజు బకాయిలను తాము అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని చెప్పారని నేడు అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా పెండింగ్ ఫీజు బకాయిలు ఇవ్వకపోవడం సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడంలో సీఎం నిర్లక్ష్యం సరికాదని ప్రభుత్వం వెంటనే విద్యార్థులు చదువులను వారి భవిష్యత్తునీ దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలల వారితో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,సంక్షేమ గురుకుల హాస్టళ్ళలో నిత్యం ఫుడ్ పాయిజన్ జరుగుతూ విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని హాస్టలల్లో ఆహార వస్తువులపై ఫుడ్ సేఫ్టీ అధికారులతో నిత్యం తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వ హాస్టళ్లు,గురుకులాల పై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా పోయిందని , అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించడం లేదని దీంతో సమస్యలు పెరుగుతున్నాయని రాష్ట్రంలో విద్యాశాఖ ప్రత్యేకమంత్రిని కేటాయించాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష ,కార్యదర్శి రామరాపు వెంకటేష్,మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి,సాయి కృష్ణ, వినయ్ రెడ్డి,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# కవులు సామాజిక నిర్దేశకులు

### -తెలంగాణ బిసి వెల్ఫేర్ స్కూల్స్ జాయింట్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్ లాల్


జనసైన్యం సిటి

సమాజాన్ని సక్రమమార్గంలో పెట్టే విజ్ఞత కవులకే ఉంటుందని, వారే సమాజ నిర్దేశకులని తెలంగాణ బిసి వెల్ఫేర్ స్కూల్స్ సంయుక్త సంచాలకులు జి.వి శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.కవిసాయంత్రం సోషల్ మీడియా గ్రూప్ ఆత్మీయ సమ్మేళనం స్థానిక వివేకానంద పాఠశాలలో జరిగిన కవుల ఆత్మీయ సమ్మేళనంలో శ్యాం ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కవి సాయంత్రం ద్వారా సోషల్ మీడియాలో పరిపుష్టమైన కవిత్వాన్ని అందిస్తున్నారని అన్నారు. ఇందులోని కవులు ప్రౌఢ సాహిత్యాన్ని అందిస్తున్నారని అన్నారు. కవి సాయంత్రం ద్వారా ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పొగిడారు. కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షులు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ఇంత మంచి బృహత్కార్యాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సాహితీమూర్తులకు తన వంతుగా ఏదైనా సహకారం అందిస్తారని అన్నారు. అనంతరం కవులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు అన్నవరం దేవేందర్, నంది శ్రీనివాస్, ఉద్యమ గాయని వొల్లాల వాణి, సంస్థ వ్యవస్థాపకులు ముక్కెర సంపత్ కుమార్, వివేకానంద పాఠశాలల చైర్మన్ సొగాని కొమురయ్య, కవులు దేవర కనకయ్య, ఎడెల్లి రాములు, మధు మురళి, కవిత భేతి, డా.మాలతీలత, నలంద దాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ తక్షణం అమలు చేయాలి

### కోలా లక్ష్మీనారాయణ సిపిఐ న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి




**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముందు ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్ లు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ప్రజా వ్యతిరేకమైన విధానాలు కొనసాగిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు అధికారాన్ని చేపట్టాడన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను పరిరక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా రైతాంగానికి బ్యాంకులలో ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు మాఫీ చేయలేకపోయారన్నారు. రైతు భరోసా పథకాన్ని అటక ఎక్కించారన్నారు. రైతాంగాన్ని మాయమాటలతో మోసం చేసిన ప్రభుత్వాలు తమ మనుగడ కొనసాగించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ పెన్షన్ పెంచుతారని ఆశతో సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న పెంచకుండా ఏదో చేశామని సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఈనాటికీ ఒక్కరికీ అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒక కలగా మిగిలిపోయింది అన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు 1500 ఇస్తామని ఈనాటికి అమలు చేయలేదన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు భూములన్నింటికీ పట్టాలిస్తామన్నారు కనీసం ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేకపోయారన్నారు. ధరణి పోర్టల్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు కూలీలకు 12000 భరోసా ఇస్తామని ఎక్కడ అమలు చేయలేకపోయారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించి కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ సీనియర్ నాయకురాలు పరకాల లక్ష్మక్క, నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పాముల మోహన్ రావు, షేక్ సుబహాన్, వై జానకి, కిషన్, సంగక్క, పొట్లపల్లి ప్రసాద్, ఖాసీం ఖాన్, చిర్రా కృష్ణయ్య, షికారు శ్రీను, రాసబంటి రమేష్, చల్లా ఉపేందర్, జి మస్తాన్, భాను తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక శివ నృత్యాంజలి అవార్డులందుకున్న వింధ్యావ్యాలీ విద్యార్థులు.

జనసైన్యం సిటి



జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్యావ్యాలీ పాఠశాల విద్యార్థులు కార్తీక శివ నృత్యాంజలి అవార్డులను అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్లోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో కీర్తి ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక అవార్డుల కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు భాష్య , శ్రీ మయి లు ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ విద్యార్థులు ప్రదర్శించిన కాంతారా శాస్త్రీయ కూచిపూడి నృత్యం అందరి చేత ప్రశంసలను అందుకుంది. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి చేతులమీదుగా వీరిరువురు ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో వింధ్యావ్యాలీ పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు అభినందించారు. అలాగే మునుముందు మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





# భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి

జనసైన్యం సిటి



ప్రపంచ హెరిటేజ్ వారోత్సవాల సందర్భంగా పురావస్తుశాఖ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ , యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల యందు ప్రతిభ పాట పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశ గొప్ప చరిత్రను కలిగి ఉందని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలుసుకునేలా మన వారసత్వ సంపదను కాపాడుకోవాలని కోరారు.విద్యార్థులు నూతన పరిశోధనలు వెలికి తీయాలని కోరారు.పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాగర్ మాట్లాడుతూ భారతీయ చారిత్రక కట్టడాలు వారసత్వ సంపద జీవవైవిధ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యువ టూరిజం క్లబ్ సభ్యులపై ఉందని చెప్పారు.చరిత్ర విభాగం హెడ్ డా. V.రాజేష్ మాట్లాడుతూ పరిరక్షించాలని గత కాలపు సంరక్షకులుగా రేపటి కోసం సహజ వారసత్వ సంపదలను రక్షించుకోవాలని కోరారు.యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ కే .సుధాకర్ మాట్లాడుతూ మానవాళిని ఏకం చేసే చరిత్ర, సంస్కృతి ప్రకృతి సమ్మేళనాన్ని ప్రపంచ వారసత్వ సంపద పరిరక్షణ యువ టూరిజం క్లబ్ సభ్యుల బాధ్యత అని గుర్తు చేశారు.ఈ సమావేశంలో కళాశాల Iqac కోఆర్డినేటర్ డా.హరిజ్యోత్ కౌర్,సహాయ ఆచార్యులు ఏ. రామ్ కిషన్ ,G.రాజేందర్,డాక్టర్ సత్య ప్రకాష్ , డాక్టర్ ప్రవీణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ డా. రామకృష్ణ మరియు పురావస్తు శాఖ సహాయ సంచాలకులు సాగర్ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులను మరియు పురావస్తు శాఖ సహాయ సంచాలకులను సన్మానించడం జరిగింది.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్

జనసైన్యం సిటి



డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ 149 వ జయంతి పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లెజెండరీ-2024 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక, సంఘ సేవకుడు, రక్తదాన సంధాన కర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను డా.ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ 2024 అవార్డు ను అందించి సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ S.సరోజనమ్మతో పాటు సినీ నటుడు నరేన్ తేజ్ పలువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఉమ్మడి ఉత్తర తెలంగాణ జిల్లాలలో రక్తదానం పై కటుకం గణేష్ యువతలో విస్తృత అవగాహన కల్పించి, వేలాది మంది రక్తదాతలను స్వచ్ఛంధ రక్తదాతలుగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంధ రక్తదాతలచే రక్తదాన సంధాన కర్తగా నిర్వహించిన పాత్ర స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వారు పేర్కొన్నారు.

ఇదివరకే పలు రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన గణేష్ కు అబ్దుల్ కలాం లెజెండరీ అవార్డు అందించడం తమ సంస్థకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. గణేష్ ఆధ్వర్యంలో మరిన్ని సమాజహిత కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయనకు తమ లాంటి స్వచ్ఛంధ సంస్థలు వెన్నుదన్నుగా ఉంటాయని వారు తెలిపారు.అనంతరం అవార్డు గ్రహీత కటుకం గణేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తింపుగా అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారు డా..ఎ.పి.జె అబ్దుల్ కలాం లెజెండరీ-2024 అవార్డు కు ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేయడం సంతృప్తిని అందించిందని, రక్తదానం పై తాను మరిన్ని విస్తృత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికను రూపొందించుకున్నానని, తనకు సహకరిస్తున్న స్వచ్ఛంధ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.

# మల్కాపూర్ గ్రామంలో మెగా మెడికల్ ఉచిత క్యాంపు నిర్వహణ

జనసైన్యం సిటి



పార్చున్ మెడికేర్ హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ఆదర్శ యువజన సంఘం భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహించినారు,130 మందికి గుండే స్కానింగ్, ఈ సి జి, బిపి, షుగర్, టెస్టు నిర్వహించి వ్యాధుల గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు జ్యోతి పోచయ్య, కాసారపు శ్రీనివాస్, క్యాంపు కోఆర్డినేటర్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి, మేనేజర్ గణేష్, రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు భరత్ ముదిరాజ్, మాజీ వార్డ్ మెంబర్ లచ్చయ్య, దేవేందర్ రెడ్డి , వెంకటేష్,ఎల్లయ్య, హాస్పిటల్ డాక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

## ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్

జనసైన్యం సిటి



సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జగిత్యాల ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసిల్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలు ఉంటే నేరుగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తే సమస్యలు పరిష్కారానికి సులభతరం అవుతుందని తాహసిల్దార్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపిడిఓ సాంబరి చంద్రశేఖర్, ఎఓ అకు రాజ్ కుమార్,ఎపియం శంకర్ పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం




హనుమకొండ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం..ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశినీ ఐలయ్య, పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన జిల్లా వ్యవసాయ అధికారి.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..కమలాపూర్ నూతన పాలక వర్గానికి చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు..ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఝాన్సీ రాణి చైర్మన్ ,ఐలయ్య వైస్ చైర్మన్ గా నియమయించబడింది..ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనేక కార్యక్రమాలు చేపట్టింది.రైతులకు రైతు భరోసా పై కొండలు ,గుట్టలు ,ఫ్లాట్ లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని సబ్ కమిటీ వేసింది..నివేదిక రాగానే రైతు భరోసా ఇస్తాం..2 లక్షల రైతు రుణమాఫీ చేశాం..రానివారికి కుటుంబ నిర్ధారణ జరుగుతుంది..2 లక్షల పైన ఉన్న వారికి పైన డబ్బులు కట్టితే 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుంది..సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం.. రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ అవుతున్నాయి.రైతులకు సంబంధించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది..కాళేశ్వరం కట్టిన తరువాతనే నీళ్లు పంటలు అన్న మాదిరిగా చేశారు.. కాళేశ్వరం లేకున్నా రికార్డు స్థాయిలో ధాన్యం వస్తుంది.ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం .ఎవరికైనా రాకపోతే మండల ఆఫీస్ లో పిర్యాదు చేయండి.ఈ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..గురుకుల పాఠశాలలో 40 శాతం మెస్ ఛార్జీలు,కాస్మొటిక్ చార్జీలు పెంచాం..రైతులకు ఎక్కడ కరెంట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం..ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి..సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయి..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తం.10 ఏళ్లలో బీజేపీ ,brs ఇచ్చిన హామీలు ఎన్ని..ఎన్ని అమలు చేశారు..ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నాం..11 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..మహారాష్ట్ర లో బీజేపీ గెలిచి కాంగ్రెస్ ఓడితే సంతోష పడుతున్నారు.రైతు బిడ్డగా ,మార్క్ ఫెడ్ చైర్మన్ గా చేశా..రైతుల సమస్యలు అన్ని తెలుసు..మీకు అండగా ఉంటానని అన్నారు.





## సౌత్ జోన్ జూడో పోటీలకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక




ఈ నెల 27,28,29 వ తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ లోని ఎల్ ఎమ్ ఎన్ సి యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ అంతర్ యూనివర్శిటీ స్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ పట్టణం లోని స్థానిక వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన బి.ఎస్సి ప్రథమ సంవత్సరం విద్యార్థి పల్లెపు చందు ఎంపికయ్యాడని వాగ్దేవి డిగ్రీ మరియు పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ విద్యార్థిని అభినందించారు. కళాశాల చైర్మన్ జి కృష్ణ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు విద్య తో పాటుగా పలు రకాల క్రీడల్లో శిక్షణ అందించి, వారిని యూనివర్సిటీ, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జూడో సౌత్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పల్లెపు చందు ని కళాశాల ప్రిన్సిపాల్ పూరెళ్ల రాజశేఖర్ గౌడ్, పీజీ ఇంచార్జి పి రమేష్ , పీడీ ఏ శ్రీనివాస్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## ఐదో వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయాలి




కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జస్టిస్ బి చంద్రకుమార్ విశ్రాంతర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 1 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐదో వార్షికోత్సవ సదస్సు నిర్వహిస్తున్నందున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సభ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రైతు ఆత్మహత్యలను నివారించుతో సహనంతో కష్టాన్ని అధిగమించాలని ఆర్థిక ఇబ్బందుల వలన ఎవరు ఆత్మహత్యలు రైతులు చేసుకోరాదని రైతులకు ఆత్మ ధైర్యం కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు కనీస మద్దతు ధర చేయాలని ప్రభుత్వానికి కోరనుట తెలిపారు 50 సంవత్సరాలు దాటిన కౌలు రైతుకు రైతు కూలీలకు 15000 పెన్షన్ ఇవ్వాలని రైతులకు బీమా పంట కల్పించాలని అతిఉసి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని నివారించి సేంద్రియ ఎరువులను సబ్సిడీ ద్వారా అందించాలని నకిలీ విత్తనాలు అరికట్టాలని నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేసే సంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కౌలు రైతు రక్షణ కల్పించి రైతులకు అందించే రుణ సాయం రైతుబంధు రుణమాఫీ సబ్సిడీ కొనసాగించాలని గిడ్డంగులు ఏర్పాటు చేసి పంటలు అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వివరించారు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అసైన్మెంట్ భూముల్లో ప్రభుత్వం తిరిగి తీసుకోకూడదని పరిశ్రమల వలన కాలుష్యం ఏర్పడి వ్యవసాయదారులకు నష్టం జరుగుతుందని పరిశ్రమల కొరకు రైతులకు నుండి భూమి సేకరణ చేసే భూమికి బదులు మరోచోట అదే స్థాయిలో భూమి ఇవ్వాలని తమ డిమాండ్లను ద్వారా డిమాండ్లను నెరవేర్చడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు రైతు సంక్షేమ సమితి హార్నిశలు రైతుల కోసం పాటుపడుతుందని ఈ సభను ఐదో వార్షికోత్సవాన్ని దిగ్విజయం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సమితి సభ్యులు మీ ఇంద్రసేన నరసింహ వర్ణ వెంకటరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించడం జరిగింది అనంతరం హైదరాబాదులో జరిగే ఐదవ వార్షికోత్సవ సదస్సును విజయవంతం చేయాలని వక్తలు కోరారు.

## ఆర్ ఎం పి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కి సన్మానం



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఆర్ఎంపి. పిఎంపీల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డబ్బా గ్రామానికి చెందిన ఆర్ యం పి శ్రీధర్ ను సోమవారం డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య,మాజీ ఎంపిటిసి దేశెట్టి శాంతి లు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాన శంకర్, గోపి రాజేందర్, గుండు రమేష్, నేరెళ్ల సుభాష్ గౌడ్, ఓల్లాడపు దేవన్న, గుంటి అశోక్, కంఠం యేసు రత్నం, దేశెట్టి కర్ణాకర్, పుప్పాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ధర్నాను జయప్రదం చేయాలి




కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు. కార్మిక. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం. నవంబర్ 26న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయాలని తల్లాడ మండల కేంద్రంలో కార్మికులకు రైతులకు కరపత్రాలు పంచుతూ టి యు సి ఐ ఆధ్వర్యంలో ప్రచారం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ ఏరియా కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షులు పటాన్ నాగులు మీరా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా రాఘవ రమణ రామకృష్ణ కిట్టు యాకోబు ఉపేందర్ వీరు తిరుపతిరావు రామయ్య అ రోశయ్య అంజి నరసరావు గోపాలరావు రంగయ్య మురళి అప్పారావు ప్రసాద్ శీను నాగ సైదులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు

# శ్వేత విప్లవ పితామహుడు డా: వర్గీస్ కురియన్

## (26 నవంబర్ "జాతీయ క్షీర దినోత్సవం" సందర్భంగా)



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అందాల పాపను చూసి "అముల్ బేబీ" అని ముద్దుగా పిలవడం మనకు అలవాటు. అముల్ బ్రాండ్ అంటే తెలియని భారతీయులు ఉండరు. అంతటి మహత్తర అముల్ సృష్టికర్త వర్గీస్ కురియన్‌ను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. భారత శ్వేత విప్లవ పితామహుడు (ఫాదర్ ఆఫ్ వైట్ రెవొల్యూషన్) డా: వర్గీస్ కురియన్ జన్మదినం 26 నవంబర్ రోజున ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ క్షీర దినోత్సవం లేదా నేషనల్ మిల్క్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. పాలు, పాల ఉత్పత్తుల్లో పోషక విలువలు, నిత్యం పాలు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పాల ఉత్పత్తులను పెంచే మార్గాలు, పాడి పరిశ్రమల లాభసాటి నిర్వహణ, పాల ఉత్పత్తిదారులను కొనియాడడం, పాడి పరిశ్రమను వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా రైతులకు పరిచయం చేయడం లాంటి ప్రధాన అంశాలను ప్రచారం చేయడమే లక్ష్యంగా జాతీయ క్షీర దినం వేదికలను వినియోగిస్తారు.

**'అముల్ డైరీ' సృష్టికర్త డా: వర్గీస్ కురియన్:**

భారత్‌లో శ్వేత విప్లవానికి నాంది పలికిన డా: వర్గీస్ కురియన్ కృషితో నేడు పాల ఉత్పత్తుల్లో మన దేశాన్ని అగ్ర స్థానంలో నిలిచింది. కోట్ల పేద రైతుల కుటుంబాల దృష్టిని పాడి పరిశ్రమ వైపుకు మరల్చి, వారి కుటుంబాల్లో/జీవితాల్లో వెలుగులు నింపి, పాల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేసి, భారతీయుల ఆరోగ్యాలను కాపాడిన మహోన్నతుడిగా కురియన్ సేవలను కొనియాడాల్సిందే. కురియన్ దూరదృష్టి, దార్శనికత ఫలితంగా "నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు" ఏర్పడడం, దాని వ్యవస్థాపక చైర్మన్‌గానే కాకుండా గుజరాత్‌లో "కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్(అముల్ డైరీ)" స్థాపన, "ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్" స్థాపన, "అల్లహాబాదు సెంట్రల్ యూనివర్సిటీ" వీసీగా పని చేయడం లాంటి అమూల్య సేవలతో తన జీవితాన్ని ఆసాంతం దేశాభివృద్ధికి అంకితం చేశారు. తను చూపిన సహకార పాల ఉత్పత్తుల ఉద్యమం ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా అల్పాదాయ దేశాలకు కూడా దారి దీపంగా మారడం హర్షదాయకం.

**కోజికోడ్ నుంచి అముల్ దాకా ప్రస్థానం:**

దార్శనికుడు, విలక్షణ ఆలోచనాపరుడు, సామాజిక ఔత్సాహికవేత్త, పేదల పక్షపాతి, నిరంతర శ్రామికుడు, మేధావి అయిన వర్గీస్ కురియన్ 26 నవంబర్ 1921న కోజికోడ్, కేరళలో జన్మించారు. అకుంఠిత దీక్షతో సహకార పాల ఉత్పత్తి సంఘాన్ని ఏర్పాటు చేసి, 1946లో అముల్ డైరీ రూపంలో ప్రపంచంలోనే అతి పెద్ద పాల సహకార సంఘాన్ని స్థాపించిన మహానుభావుడు కురియన్. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన కురియన్ కృషితో పాల ఉత్పత్తిదారులు ఊపిరి పీల్చుకోవడం, పాల ఉత్పత్తులతో తమ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం, పాడి పరిశ్రమను లాభాల బాటన నడిపించడం, మధ్యవర్తుల ఆగడాలను అరికట్టడం, మార్కెటింగ్ సౌకర్యాలు పెంచడం, పాడి రైతులకు దిశ నిర్దేశనం చేయడం లాంటి సత్కార్యాలను సుసాధ్యం చేసిన కురియన్ సేవలు మరువలేనివి. కురియన్ కృషితో ప్రపంచంలోనే అతి పెద్ద "ఆపరేషన్ ఫ్లడ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కురియన్ చొరవతో దాదాపు 30 సంస్థలు ఏర్పడడం, వాటిని రైతులు/శ్రామిక వర్గాలు నడపడం జరుగుతోంది. అముల్ బ్రాండ్ విజయవంతం కావడంలో వర్గీస్ సేవలే ప్రధానం. కురియన్ కృషిని గుర్తించిన పౌర సమాజం ఆయనకు పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, రామన్‌మెగసెసె, కృషి రత్న, వరల్డ్ ఉడ్ ప్రైజ్ లాంటి పురస్కారాలను అందజేశాయి.





**జాతీయ క్షీర దినోత్సవ వేడుకలు:**

జాతీయ క్షీర దినోత్సవం వేదికగా కురియన్ అమూల్య సేవలను గుర్తు చేసుకుంటూ వారు చూపిన బాటలో నడిచే ప్రయాత్నాలను చేయడం, సదస్సుల నిర్వహణ, పాడి రైతులకు శిక్షణలు, పాలలో ఉన్న పోషక విలువలను ఏకరువు పెట్టడం, పౌర సమాజ ఆరోగ్య పరిరక్షణలో పాడి రైతుల పాత్రను శ్లాఘించడం, పాల సరఫరా శృంఖలాలను పటిష్ట పరచడం, డైరీ పరిశ్రమలను నెలకొల్పడం, విద్యాలయాల్లో యువత/పిల్లలకు పోటీలను నిర్వహించడం, పాల ఉత్పత్తిలో ప్రగతి సాధించిన రైతులను ప్రస్తుతించడం లాంటి పలు అంశాలను చర్చించడం జరుగుతుంది.

తల్లి ముర్రు పాలే ఏకైక అమృతాహారంగా మన జీవితాలు ప్రారంభమై, తొలి ఒకటి లేదా రెండేళ్లు రొమ్ము పాలును ప్రధాన పోషకాహారంగా తీసుకొని ఎదిగిన మనిషికి పాల ప్రాధాన్యాన్ని విడమర్చి చెప్పాల్సిన పని లేదు. పాల ఉత్పత్తిదారుల ఆరాధ్య దైవంగా నిలిచిన వర్గీస్ కురియన్ చూపిన దారిలో నడుస్తూ, కుటుంబాల ఆదాయాలను/ఆరోగ్యాలను/సుఖసంతోషాల ను పెంచుకుంటూ పాడి పరిశ్రమను అనుబంధ ఆదాయ వనరుగా మార్చుకుంటూ దేశ పౌరుల ముంగిట పాలు, పాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచుదాం, మానవాళి ఆయురారోగ్య శ్రేయస్సుకు క్షీరాన్ని పునాదిగా మార్చుదాం.






జనచిత్రం

# మోదీ-ట్రంప్ స్నేహ బంధం ముందు అమెరికా అరెస్ట్ వారెంట్ అదానీని ఏం చేస్తుంది?



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

ఆరెస్సెస్,భజరంగ్ దళ్, బీజేపీ శ్రేణులు సంప్రదాయకంగా రాజకీయాలలో అవినీతిని ఎండగట్టడంలో ముందజెలో ఉన్నాయి. వారికి హిందూ మతం పట్ల ఆపేక్ష ఉండవచ్చు.కానీ అవి ముమ్మాటికీ రాజకీయ వ్యవస్థలో క్రింది స్థాయి నుండి నీతి,నిజాయితీ, శీల నిర్మాణానికి కృషిచేసిన మాట నిజం. శిశు మందిరంలో చదువుకున్న విద్యార్థులకు ,దైవ భక్తితో పాటు, దేశభక్తి, రుజు వర్తనకు బాటలు వేసిన మాట నిజం. వాజ్ పాయి, ఎల్.కే. అద్వానీ,మురళీ మనోహర జోషి, సుష్మాస్వరాజ్, రాజ్ నాథ్ సింగ్, మొదలైన కాకలు తీరిన నేతలు అవినీతికి వ్యతిరేకంగా కంకణం కట్టుకొని నీతికి పట్టం కట్టారు.

ఈ కోవలోకే నరేంద్రమోదీ,గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ ఆయన పాలనలో ఇతరత్రా లోపాలు చూపవచ్చు. కానీ అవినీతి విషయంలో మోదీజీకి ప్రధాన మంత్రిగా కూడా అవినీతి మరకలు మొన్న మొన్నటి వరకు అంటలేదు.గ్రీకు తత్త్వవేత్త ప్లేటో చెప్పినట్లు "పరిపాలకునికి భార్యాబిడ్డలు ఉండకూడదు. వారు వివాహితులు అయితే,పిల్లలు కలిగితే... సంతానం పై మమకారంతో అవినీకి పాల్పడవచ్చు. కనుక గ్రీకు నగరాలు (ఏథెన్స్, స్పార్టా తుతైరా మొదలైన)నగర రాజ్యాలలో పాలకులకు భార్యా బిడ్డలు ఉండకూడదు" అని ప్రచారం చేశాడు. మోదీకి కూడా భార్యా,పిల్లలు లేరు. కనుక, అవినీతికి పాల్పడే అవసరం ఆయనకు లేదు. అందుకే, దేశానికి ప్రధానిగా మోదీ అవినీతి రహిత పాలన అందిస్తారు అనే ప్రజాభిప్రాయం సర్వత్రా వ్యాపించింది.

కానీ మోదీ,అదానీ వ్యక్తిగత స్నేహం, ఆ అభిప్రాయానికి తూట్లు పొడిచింది. ఒక ఆంగ్ల సామెత ప్రకారం "నిన్ను గురించి తెలుసుకోవాలీ అంటే... మొదట నీ స్నేహితులు ఎవరో తెలుచుకుంటే చాలు. నీవు ఏలాంటి వాడివో అంచనా వేయటానికి" అని ఉంది.

అదానీ, పక్కా వ్యాపార వేత్త. వ్యాపారంలో లాఘవంగా లాభాలు సంపాదించటం ఏలాగో బాగా గుట్టు మట్లు తెలిసిన వాడు.మోసకారిగా పేరుపడ్డవాడు.అలాంటి స్నేహితుని వల్ల మోదీ నిజాయితీ పై మరకపడింది. దానికి ప్రధాన కారణం 2014 కు ముందు ఎన్నికల ప్రచారానికి అదానీ సొంత విమానాన్ని విరివిగా ఉపయోగించటం. ప్రధాని పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి కూడా అదానీ వ్యక్తిగత విమానంలో ప్రయాణం చేయటం.దానికి తోడు కోవిడ్ -19 దేశం,ప్రపంచం అంతా అతలాకుతలం అవుతున్న సమయంలో ఇతర వ్యాపార సంస్థలు స్థభించిపోయినా...అదానీ వ్యాపార గ్రూపు సంవస్థలు మాత్రం ఇబ్బడి మొబ్బడిగా లక్షల కోట్లు లాభాలతో అతి తక్కువ సమయంలో ఎగసి పడ్డాయి.అది ఏలా సాధ్యం అయింది? అమెరికా షార్ట్ సెల్లింగ్ వ్యాపారి హిండెన్ బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్ తో ... అదానీ వాపార సంస్థ బండారం బయటపడింది.మనీ ల్యాండరింగ్,డూప్ వ్యాపార సంస్థలు (షెల్ కంపెనీలు)తెరచి... క్విడ్ ప్రో కో..పద్ధతిలో వేల కోట్లు సెబీని మోసగించి,కుత్రిమంగా షేర్ల విలువలు పెంచి దేశ,విదేశాలలో మదుపర్లను మోసగించిన విధానాన్ని ఆరిపోర్ట్ వెల్లడించింది. అదానీ గ్రూప్ షేర్ ధరలు సెబీలో ఒక్కసారిగా కుప్పకూలాయి. ఎల్.ఐ.సీ, ఎస్.బీఐ మొదలైన సంస్థల షేర్ల విలువ బహిరంగ మార్కెట్లో బోల్తా పడ్డాయి.

**మన వ్యవస్థలు అదానీకి కొమ్ముకాశాయి:**

ప్రజాధనం లక్షల కోట్లు ఆవిరైనా... మన ప్రధాని మోదీ కానీ,మన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గానీ నోరు మెదప లేదు. అదానీ స్థానంలో రాహుల్ గాంధీ గానీ,మరో కాంగ్రెస్ కీలక నేత ఉండి ఉంటే...భూనభోంతరాలు దద్దరిల్లి ఉండేవి. పార్లమెంట్లో రంకెలు వేస్తూ...బీజేపీ మంత్రులు,ఎంపీలూ వీరంగం సృష్టించే వారు.ఇక గోదీ మీడియా పీకలు తెగిన మేకల్లా...అరచి ఘీ పెట్టేవారే.రిపబ్లిక్ టీవీలో అరుణ్ గోస్వామి "దీ నేషన్స్ కొష్యన్స్ టూ నైట్" అంటూ ప్రైమ్ టైమ్ లో తన పడికట్టు వందిమాగాధుల, ఆస్థాన విద్వాంసులతో నానా యాగి చేసేవాడే.కానీ ఒక్కసారిగా వారి నోళ్ళకు పక్షవాతం కమ్మింది. విపక్షనేతలు విచారణ కోరినా, చర్చకు అనుమతించ కుండా స్పీకర్ సైంధవుడిలా అడ్డు తగిలారు.పైగా విపక్షనేతలనే క్రమశిక్షణ పేరుతో సభ నుండి బహిష్కరించారు.మన సీబీఐ,ఈడీ,ఐటీ మొదలైన దర్యాప్తు సంస్థలు కలుగులో దాగాయి. మన సుప్రీం కోర్ట్ "దొంగకు తాళం చెవి ఇచ్చినట్లు" సెబీకే దర్యాప్తు చేయమని ఆదేశించింది.సెబీ అదానీ కంపెనీలపై క్షుణ్ణంగా దర్యాప్తు జరప లేదు. (ఆ సంస్థ డైరెక్టర్ మాధవీ పురి బుచ్ కు ఆమె భర్తకూ స్వయంగా అదానీ కంపెనీల్లో వాటాలు ఉన్నాయనీ హిండెన్ బర్గ్ వెల్లడించింది)పైగా అదానీ పవిత్రుడు అంటూ క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చింది. సుప్రీం కోర్ట్ 'పబ్లిక్ లిటిగేషన్' యాక్ట్ లో భాగంగా పరిగణించి అదానీ కుంభకోణాన్ని స్వయంగా తన పర్యవేక్షణలో విచారణ జరపకుండే పునర్విచార అవసరం లేదని తేల్చింది.దానితో అదానీ ఆర్థిక సంస్థలు మళ్ళీ పుంజుకున్నాయి. తిరిగి అదానీ భారత్ కుబేరులలిస్ట్ లో రెండవ స్థానాన్ని చేరుకున్నాడు.









**మరో సారీ అదానీపై ఆరోపణలు:**

ఇప్పుడు, మోదీకి ఆప్త మిత్రుడు గౌతమ్ అదానీ అవినీతి భాగోతం మరోసారి అమెరికాలో బయటపడింది.అయితే ఈ సారి దర్యాప్తు జరిపింది మన పోలీసులు కాదు.అరెస్ట్ వారెంట్ జారీ చేసింది మన సుప్రీంకోర్ట్ కాదు.అమెరికాలో అత్యున్నత దర్యాప్తు సంస్థ ఎఫ్.బీ.ఐ.చేపట్టింది. అదానీ వ్యాపార సంస్థల నేరాలపై పక్కాగా ఆధారాలు సంపాదించి కోర్ట్ కు చూపింది. అమెరికా ఫెడరల్ కోర్ట్ అదానీతో పాటు ఆయన మేనల్లుడుతో సహా మరో ముఖ్య అనుచరులపై ఏకంగా అరెస్ట్ వారెంట్ విడుదల చేసింది.

ఆయనా మోదీ -ట్రంప్ స్నేహ బంధం అండగా ఉండగా అదానీకి వెరుపెందుకు? అందుకే ఈ ఉడుత ఊపులకు అదానీ అదరలేదు, బెదరలేదు.పైగా ఎప్పటిలా ఆయన సంస్థలు తాము ఏ నేరం చేయలేదని ధైర్యంగా బుకాయిస్తున్నాయి కూడా.

గతంలో అదానీ వ్యాపార సంస్థల పై ఆరోపణలూ అవమానాలు, విమర్శలు ఎన్నో వచ్చాయి. అవి వారికి మామూలే. ఇలాంటి వాటిని వారు అసలు ఖాతరు చేయరు. బెదిరిపోయిన చరిత్ర లేదు. ఫెడరల్ కోర్ట్ తీర్పు కానీ, అరెస్ట్ వారెంట్ కానీ తమను ఏమీ చేయలేవనీ ధీమాగా ఉన్నాయి. అందుకు కారణం మోదీ-డోనాల్డ్ ట్రంప్ స్నేహా బంధమే తన పరివారానికి రక్షణ అని భావిస్తున్నాయి. తమకు వచ్చిన ముప్పు ఏమీ లేదనీ,మోదీ అమెరికాలో తన లాబీతో చక్రం తిప్పగలడనీ గోదీ మీడియా విస్తృతంగా ప్రచారం చేస్తుంది."మహా... అయితే కోర్ట్ తుది తీర్పులో అదానీకి పెనాల్టీ విధించవచ్చు నని" ప్రచారం జరుగుతుంది.

**"సెకీ" మౌనం:**

ఇక మరో వైపు చూస్తే ఈ ఆరోపణలకు కేంద్ర బిందువుగా వున్న సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) డైరెక్టర్ ఆర్.సి గుప్తా మాట్లాడుతూ "ఈ కుంభకోణంలో తమ సంస్థ పేరు ఎక్కడా రాలేదు గనక తాము స్పందించాల్సిందేమీ లేదని" తేల్చేశారు.

**వైసీపీ నిర్లక్షంతో కూడిన మొండి వాదన:**

రూ.1750 కోట్లముడుపులు తీసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీ.ఎం.జగన్ తాము కేంద్ర ప్రభుత్వ సంస్థ 'సెకీ' తో ఒప్పందం చేసుకున్నాము తప్పితే... తమకూ... అదానీ తో ఏలాంటి సంబంధం లేదు పొమ్మంటున్నాయి. ఏ.పీ. ప్రస్తుత సీఎం.చంద్రబాబు కూడా ఈ వాదనకు బిత్తరపోయాడు. పైగా జగన్ అవినీతి గురించి మాట్లాడితే అటు మోదీ ప్రాణ స్నేహితుడు అదానీ పై ఆరోపణలు నిజమని తేల్చినట్లే.దానితో జగన్ పై పీకల వరకు ఎంత కోపం ఉన్నా... మోదీ అండ,దండలు ఉన్న అదానీ గురించి చంద్రబాబు నోరెత్తే సహాసం చేయలేడు. ఇది సినిమా కాదు గనుక పవన్ కళ్యాణ్ అవినీతిపై పంచ్ డైలాగులు చెప్పలేడు.అందరూ తేలు కుట్టిన దొంగలే. మౌన బాబాలే.

**మీడియా పిరికితనం:**

గతంలో అదానీ కంపెనీలపై పరిశోధనాత్మక కథనాలు పుంఖాను,పుంఖాలు వెలువరించిన పలువురు విలేకరులు, పత్రికలు,వెబ్ సైట్లు కూడా ఎన్నో సవాళ్ల ను ఎదుర్కొన్నాయి.జైళ్ళ చేదు అనుభవాలు ఉన్నాయి. దానితో ప్రస్తుత మీడియా సైలెంట్టైపోయాయి. రిపబ్లిక్ టీవీలో ఎప్పటిలా అదానీ,ట్రంప్ భజన విరామం లేకుండా కొనసాగుతున్నాయి.

**బీజేపీ ప్రభుత్వం పలాయిన వాదం:**

ఈ కుంభకోణంలో బయటికొచ్చిన అయిదు రాష్ట్రాలు-ఏ.పీ, తమిళనాడు, ఒరిస్సా, చత్తీస్‌గఢ్, కాశ్మీర్ బీజేపీ యేతర పార్టీల ఏలుబడిలో వున్నాయి. కనుక తమకు ఈ కేసుతో సంబంధమే లేదు. పొమ్మంటుంది.అందుకే ఇంత పెద్ద ఫ్రాడ్ బయట పడితే కూడా కేంద్రం చోద్యం చూస్తుంది.

సీబీఐ,ఈడీ,ఐటీ శాఖలు అదానీని అరెస్ట్ చేసే దమ్ము లేక ఛేష్టలుడిగి చూస్తున్నాయి.

ఈ లోగా అన్నీ సర్దుబాటు చేసుకున్న అదానీ గ్రూప్ సంస్థలు వ్యాపారాలు, వాటాల అమ్మకం మళ్లీ ఊపందుకున్నట్టు కథనాలు వచ్చాయంటే అంతా ప్రధానీ మోదీ చలవే!



## పద్మ కు జన్మదిన శుభాకాంక్షలు

## అంబేద్కర్ విగ్రహం పై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**కాయితి శంకర్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు**



జగిత్యాల నడిబొడ్డున ఉన్న జాతిపిత నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాకేంద్రంలోని జగిత్యాల నడిబొడ్డున ఉన్న విగ్రహాన్ని ధ్వంసం చేయడమంటే చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే ఇలాంటి దాడి జరిగిందన్నారు.అంబేద్కర్ విగ్రహం పై దాడిని అన్ని వర్గాల ప్రజలు పార్టీలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు అంబేద్కర్ విగ్రహం పై దాడి అంటే రాజ్యాంగం పై దాడి జరిగినట్లేనని.దాడికి పాల్పడినదుండుగులను వెంటనే గుర్తించి వారిని కఠినంగా శిక్షించి దేశ బహిష్కరణ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.


# రిపోర్టర్లు కావలెను

జన సైన్యం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న జనసైన్యం దినపత్రికల్లో పనిచేసెందుకు ఈ సెంటర్లల్లో విలేఖర్లు కావలెను. ఆసక్తి కలవారు.

ఈ క్రింది నెంబరుకు సంప్రదించండి. 9966638886

కరీంనగర్బ్యూరో, కరీంనగర్ ప్రతినిధి, హుస్నాబాద్, కరీంనగర్, కరీంనగర్ సిటి, కరీంనగర్ కార్పోరేషన్ , కలెక్టరెట్ కరీంనగర్, కల్చరల్ కరీంనగర్, టవర్ సర్కిల్ కరీంనగర్, కరీంనగర్ క్రీడా ప్రతినిధి సైదపూర్, తిమ్మాపూర్, కోత్తపల్లి, శంకరపట్నం, మనకోండూర్, కరీంనగర్ రూరల్, రామడుగు, గంగాధర, చోప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట, ఎల్క తుర్తి, ఇల్లందకుంట, వీణవంక, చిగురుమామిడి, హుస్నాబాద్, ముల్కానూర్, పెద్దపల్లి, ఓదెల, ఎలిగేడు రామగుండం, గోధవరిఖని, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్, ధర్మారం, మంధిని, కాటారం, కాళేశ్వరం, మహదేవ్పూర్, జూలపల్లి, జగిత్యాల, కోడిమ్యాల, మల్యాల, కోండగట్టు, కోరుట్ల, మోట్టుపల్లి, ఇబ్రహింపట్నం, మల్లాపూర్, సిరిసిల్ల, వెములవాడ, సిరిసిల రూరల్, కొనరావుపేట, చందుర్తి, బోయినిపల్లి, కథలాపూర్, ఇల్లంతకుంట ఎల్లారెడ్డి పేట


## దారి పొడవున ధాన్యరాశులు కొనేవారు ఎక్కడ





# మన ఆటలు గుర్తున్నాయా



ఆట పేరు: కోతి...కోతి...టైం ఎంత?

## కరీంనగర్ కార్పొరేషన్ లో కొత్తపెల్లి మున్సిపాలిటీ విలీనంపై వ్యతిరేకిస్తున్న కౌన్సిలర్లు




కొత్తపల్లి మున్సిపల్ పట్టణ కౌన్సిల్ సాధారణ సమావేశంలో. కొత్తపెల్లి మున్సిపల్ పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయటంపై. సుదీర్ఘ చర్చను జరగగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ మరియు కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడానికి వ్యతిరేకిస్తూ తీర్మానించడం అయినది. బిజెపి కౌన్సిలర్లు కొత్తపల్లి పట్టణాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడానికి సుముఖంగా ఉన్నామని తెలిపారు. దీనితోపాటు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలపనైనది. ఇట్టి సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కమిషనర్ కట్ల వేణుమాధవ్, మరియు కౌన్సిలర్లు. .మున్సిపల్ వైస్ చైర్మన్ జేరిపోతుల అంజలీ. జేరిపోతుల మొండయ్యా. మానుపాటి వేణుగోపాల్. గున్నాల విజయ రమేష్. ఎస్ కే నజియా బాబా. స్వర్గం వజ్రా దేవి. గందు రాంబాబు. చింతల సత్యనారాయణ రెడ్డి. వేముల కవిత. మహమ్మద్ ఫక్రుద్దీన్. కట్ల మమతా సుధాకర్. షహనాజ్ మునవ్వర్ ఖాన్ . చెట్పల్లి ప్రభాకర్. మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి సమావేశానంతరం. BRS కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ మెంబర్లు. అందరూ కలిసి వెళ్లి లోకల్ బాడీస్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌ని కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది..



## మున్నూరు కాపు సంఘ స్థలాన్ని పరిశీలన చేసిన జిల్లా కమీటి




మున్నూరు కాపు సంఘానికి ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల ఖాళీ స్థలాన్ని జిల్లా కమీటి అధ్యక్షులు బొప్ప దేవయ్య ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు ప్రభుత్వం సంఘానికి కేటాయించిన రెండు ఎకరాల కాళీ స్థలం భవన నిర్మాణానికి అనువుగా లేనందున ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రత్యమ్నయంగా ఐదు ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని సంఘానికి ఇప్పించుకోవాలని సంఘం ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు, ఈ నెలాఖరు లోగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో జిల్లా కమిటీ వివిధ మండలాల అద్యక్షులతో కలిసి వంద మంది సంఘం ప్రతినిధులు స్థల పరిశీలన చేయాలని నిర్ణయించారు, ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు జిల్లా కార్యవర్గ సభ్యులు వేములవాడ, సిరిసిల్ల పట్టణ అద్యక్షులు వివిధ మండలాల అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

## బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గా బొమ్మ రంజిత్ గౌడ్

**జనసైన్యం సిటి**



భూపాలపల్లి జిల్లా గోర్లవేడు గ్రామానికి చెందిన బొమ్మ రంజిత్ ఉమ్మడి జిల్లా బి.సి. విద్యార్థి సంఘం అధ్యక్షులుగా నియమించినట్లు జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. క్రిష్ణయ్య ఆదేశాల మేరకు ఆదర్శ కళాశాలలో లా చదువుతున్న బొమ్మ రంజిత్ గౌడ్ , ఉమ్మడి వరంగల్ జిల్లా బి.సి. విద్యార్థి సంఘం నూతన అధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకం, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పులి శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా బి.సి. సంఘం అధ్యక్షుడు బుట్టి శ్యాయదేవ్ ఆదేశాల మేరకు ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, ఈ గౌరవమైన పదవిని ఇవ్వడం పట్ల అంగీకరించిన ఆర్. క్రిష్ణయ్య కు పులి శ్రీనివాస్ గౌడ్ కు బుట్టి శ్యాయదేవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషంగాఉంది. బాధ్యతను తీసుకుని విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో మరింత కృషి చేస్తూ, బి.సి. విద్యార్థుల కోసం పోరాటం చేస్తానని అన్నారు. ప్రత్యేకంగా బి.సి. విద్యార్థుల ప్రగతికి కొత్త దిశను చూపించాలని సమస్యలను పరిష్కరించేందుకు మరింతగా కృషి చేసి బీ.సి. విద్యార్థుల హక్కులు, సమాన అవకాశాలు కల్పించడం. విద్యా,ఆర్థిక, సామాజిక న్యాయం సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో బి.సి. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పోరాడుతానన్నారు. సమాజంలో అన్ని వర్గాల మధ్య సమానత్వం కోసం కృషి చేస్తానని ప్రకటించారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థుల విహారయాత్ర












స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 250 మంది పదవతరగతి విద్యార్థులు 5 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణం విహారయాత్ర కు వెళ్లారు. ఇందులో భాగంగా విద్యార్థులు కైలాసగిరి,రుషికొండ,ఆర్కే బీచ్, బొర్రా గుహలు,అరకు వ్యాలీ, పద్మపురం గార్డెన్, ట్రైబల్ మ్యుజియం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, సింహాచలం, గాలికొండ వ్యూ పాయింట్, కాఫీ తోటలను సందర్శించారు. విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించి,మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం విహారయాత్రలకు పంపిస్తామని, దర్శనీయ ప్రదేశాలను సందర్శించడం విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువు పై మరింత ఆసక్తి కనబరుస్తారని విద్యాసంస్థల చైర్మన్ డా౹౹ ఇ.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా౹౹ ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్ రావు మరియు హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు,రబీంద్ర పాత్రో, మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..

# పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు ఎప్పుడు గమనిస్తూ ఉండాలి

## యాదగిరి శేఖర్ రావు ఇండిపెండెంట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

మానకొండూరు మండల కేంద్రంలోని ఎద్యుకేషన్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టభద్రుల యాదగిరి శేఖర్ రావు .ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెరిగి మంచిగా రాణించాలంటే టీచర్ల పాత్ర ఎంత ఉందో తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉంటుందని చెప్పారు ముఖ్యంగా పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు ఎప్పుడు గమనిస్తూ ఉండాలని చెప్పారు పిల్లలు చదువులో ఉన్న శ్రద్ధ ఏ సబ్జెక్టుల వారిగా ఎంతవరకు ఉందనేది ఇంటికి వచ్చాక ఒకసారి చెక్ చేయాలని కోరారు.



జనసైన్యం సిటి







చదువుతో పాటుగానే పిల్లల్లో ఉండే సృజనాత్మకతమైన అంశాలు ఏవైనా ఉంటే వాటిని గుర్తించి ప్రోత్సహించాలని చెప్పారు. చదువుతోపాటుగా ఆటల్లో రాణించేలా వారిని ప్రోత్సహించలని కోరారు. చదువులో వచ్చే మార్పులే వారి కోలమానంగా తీసుకోవద్దని సూచించారు. పెద్దలపట్ల మరియు సమాజం పట్ల సేవా దృక్పథం కలిగి ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు సెల్ ఫోన్లు వాడడం వల్ల వచ్చే అనర్థాలను ముందుగా గుర్తించి సెల్ ఫోన్ లకు దగ్గర అవ్వకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రస్మా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ మానకొండూరు మండల ట్రస్మ అధ్యక్షుడు రవీందర్ తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమం అనంతరం నాంపల్లిలో సమావేశమైన సిరిసిల్ల జిల్లా ట్రస్మా అధ్యక్షుని ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది సిరిసిల్ల జిల్లా వివిధ మండలాలకు చెందిన సుమారు 100 మంది కరస్పాండెంట్లు పాల్గొని ముక్తకంఠంతో తమ మద్దతును యాదగిరి శేఖర్ రావుకు ప్రకటిస్తున్నామని తెలిపారు తమకు కష్ట కాలంలో ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా మరియు వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 న మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చెన్నయ్య

జనసైన్యం సిటి



మాల మాల అనుబంధ కులాల ఆర్ టి సి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సామ్రాట్ కాంప్లెక్స్ శాంతిచక్ర ఇంటర్నేషనల్ లో జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి చెన్నయ్య పాల్గొని ప్రసంగిస్తూ మాల మాల అనుబంధ కులాల ఉద్యోగులు జాతిని సమైక్య పరిచి, చైతన్య వంతంగా మార్చటం లో ముందుండాలని విజ్ఞులైన మీరు బాబాసాహెబ్ మార్గంలో జాతి పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఇంకా ఈ సమావేశం లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వనర్ డి సర్వయ్య గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ రాజు వస్తాదు. తదితరులు మాట్లాడుతూ సింహ గర్జన సభ విజయవంతం చేయటానికి అందరూ కృషి చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కొచైర్మన్లు తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం చేయడం బాధాకరం

## రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

**జనసైన్యం సిటి**

గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొందరు దుండగులు కావాలనే ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు ఇలాంటి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షిస్తే మరోమారు ఇలాంటి సంఘటనలు పునఃరావృతం కావని వారు అన్నారు దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అంబేద్కర్ విగ్రహాల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, దోసల ఉపేంద్ర ,నల్ల రాజ్ కుమార్ మండల అధ్యక్షులు లక్కం బాబు తుమ్మల సాయికుమార్ పిట్ల రఘు జంగ రాకేష్ తోడెటి సుదర్శన్ గాదం శంకర్ దోసల శంకర్ నల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగ దినోత్సవన్ని విజయవంతం చేయాలి.

## జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి




తిమ్మాపూర్: మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం రూపొందించి దేశ ప్రజలకు అంకితమించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26(మంగళవారం)న రాజ్యాంగ దినోత్సవన్ని మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహిస్తున్నామని దీనికిగాను మండలంలోని సీనియర్ అంబేద్కర్ లిస్టులు, మేధావులు,అంబేద్కర్ సంఘల గ్రామ శాఖ అధ్యక్షులు,సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో కోరారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని, మన దేశానికి లిఖితపూర్వక రాజ్యాంగం రాయాలని, డాక్టర్ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చి నప్పటికీ ఎవరూ ముందుకు రాలేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుకు వచ్చారని, భారత రాజ్యాంగ రచన సంఘం చైర్మన్ గా 1947 ఆగస్టు 29న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నియమించబడ్డారని అన్నారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలని ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రాసి ఈ దేశానికి అంద జేశారని,దాంతో మనము సర్వసత్తాక, సామ్యవాద, సార్వభౌమాధికార గణతంత్ర రాజ్యాన్ని మనం నిర్మించుకున్నామన్నారు.దీంతో 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, దాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఒక కొన్ని రోజులుగా రాష్ట్రంలో జాతీయ జెండా వేడుకల్లో కొంతమంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పెట్టడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని, ప్రజల్లో చైతన్యం చేయుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ప్రతి ఇంటికి రాజ్యాంగం పీఠికను ప్రభుత్వం అందజేయాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు తప్పనిసరి చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

# డీ.వై.ఎస్.వో ను సస్పెండ్ చేయాలి.

## AIFB బండారి శేఖర్ డిమాండ్

కరీంనగర్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్వి శ్రీనివాస్ డబ్బులు తీసుకుని ప్రైవేట్ ఆర్చర్ అకాడమీకి ఉచితంగా అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించి, విద్యుత్ చౌర్యం పాల్పడుతున్న అకాడమీ నిర్వాహకులకు ఆశ్రయం ఇచ్చిన డీవైఎస్ వోను సస్పెండ్ చేయాలని ఈ రోజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కి పిర్యాదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో డీవైఎస్ వోగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ తన ఇంటి నెం. 8-2-65/1, భగత్నగర్, కరీంనగర్లో నివాసం ఉంటున్న తన ఇంటి యజమాని కోసం అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియం వెనుక రెండు నుండి నాలుగు గుంటల స్థలాన్ని ఆర్చరి అకాడమీ కోసం కేటాయించడం దుర్మార్గమని అన్నారు. నగరంలోని వివిధ కోచింగ్ సెంటర్లు అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ను అడ్డగా చేసుకొని ఇలాంటి రుసుములు చెల్లించకుండా కోచింగ్ లు ఇస్తున్నాయని విమర్శించారు. కోచింగ్ సెంటర్ల వద్ద నుండి డివైయస్ఓ అడ్డగోలుగా డబ్బులు తీసుకొని ఈ వ్యవహారానికి తెరలేపరాని విమర్శించారు. నగరంలోని కోచింగ్ సెంటర్లకు అంబేద్కర్ స్టేడియం అడ్డగా మారడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఏ కోచింగ్ సెంటర్ నుంచి ఎన్ని డబ్బులు అంబేద్కర్ స్టేడియానికి చెల్లిస్తున్నారో డీ.వై.ఎస్.వో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలనే డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఒక కోచింగ్ సెంటర్ అర్చరి నిర్వహించుకోవడం కోసం అంబేద్కర్ స్టేడియంలో గల ఇండోర్ స్టేడియంకు లైట్లు అమర్చుకునేందుకు తన ఇంటి యజమానికి అనుమతి ఇచ్చి ఇండోర్ స్టేడియానికి లైట్లు ఏర్పాటు చేయించడం వెనుక ఎన్ని డబ్బులు చేతులు మారినయో తెలుపలని అన్నారు. అంతేకాకుండా నగరపాలక సంస్థ వీధి దీపాల నుంచి అక్రమంగా విద్యుత్ లైన్ను ఏర్పాటు చేసి ఆర్చరి స్థలం వద్ద లైట్లు ఏర్పాటు చేసినవారిపై, కోచింగ్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ గారికి కూడా పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.తన ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియంలో స్థలం కేటాయించడమే కాకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడి ఆ స్థలం వద్ద కరెంట్ ఏర్పాటు చేసి ఇంటి యజమానికి అంబేద్కర్ స్టేడియాన్ని తాకట్టు పెట్టిన డీవైఎస్ వో శ్రీనివాస్ గౌడ్ ను పై సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె. బద్రినేత పాల్గొన్నారు.




## బీసీ లకు రిజర్వేషన్లు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలి

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ




బిసి సంక్షేమ సంఘం సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బిసి ల సమరభేరి కార్యక్రమానికి మన బిసి కులసంఘాల నాయకులు, బిసి సోదరులందరూ పెద్దఎత్తున తరలివచ్చి సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు R కృష్ణయ్య, trs నాయకులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు Ch హన్మంతరావు, cpiml నాయకులు కోదండరాం, వకుళాభరణం కృష్ణప్రసాద్, గుజ్జ సత్యం, నీల వెంకటేష్, నందగోపాల్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టి, కులగణనలో జణగణన కార్యక్రమాన్ని వెంటనే చేపట్టి బీసీ లకు రిజర్వేషన్లు పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులగణన ప్రత్యేక కమిషన్ కు నివేదిక అందించాలని, బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సరైన ప్రాధాన్యం కల్పించాలని, సమాజంలో అంతరాలను రూపుమాపడానికి, బలహీనవర్గాలను మరింత పైకి తీసుకురావడానికి ఈ ప్రభుత్వాలు కృషి చేయాలని, ముఖ్యంగా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు రాజకీయరంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు పెంచాలని, దేశంలో అణగారిన కులాలను అణచివేసే దోరణి కొనసాగుతుందని, అధికారంలో బీసీలకు వాటా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా కేంద్రంలో బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం దురదృష్టకరమన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళల కోటా, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని గతంలో బీసీలను మోసం ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని, అదే ఇప్పటికైనా అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే కులగణన విధివిధానాల కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బి.సి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మత్స్యకారులను నిండ ముంచాలని చూస్తున్న రేవంత్ రెడ్డి!

### జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు



**జనసైన్యం సిటి**

ముదిరాజ్ మత్స్యకారుల భవిష్యత్తును చిన్నాభిన్నం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీస్మించుకొని ఉన్నాడని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు.
చిన్నకోడూరు మండలం రంగనాయక సాగర్ పైన సోమవారం నాడు మాజీ రైతుబంధు డైరెక్టర్ మెడికల్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలతో కలసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నిరసన తెలిపి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముదిరాజుల గురించి గొప్పలు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్లల పంపిణీ అన్యాయం చేస్తున్నాడని వారు అన్నారు ఇప్పటికే ప్రభుత్వం సగానికి పైగా కోత విధిస్తే అరాకొర పంపిణీ చేస్తున్న చేప పిల్లల్లో చీకటి కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయని అందుకు నిదర్శనం రాత్రిపూట దొంగ చాటున అన్నపూర్ణ రిజర్వాయర్లో చేప పిల్లల్ని వదలడం అని అన్నపూర్ణ సాగర్లో ఐదు లక్షల పైన చేప పిల్లలు పోయాల్సి ఉండగా కేవలం 1,70,000 మాత్రమే చేప పిల్లలు పోసి కాంట్రాక్టర్లు అధికారులు చేతులు దులుపుకోవాలని జేబులు నింపుకోవాలని చూశారని వారు అన్నారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో ముదిరాజ్ లకు నూతన సొసైటీలు ఏర్పాటు చేస్తూ 100% సబ్సిడీ కింద ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి ముదిరాజ్ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధిని కోరుకున్నారని అదేవిధంగా చేపలకు వేటకు వెళ్లే మత్స్యకారులకు సైకిల్ మోటారు సబ్సిడీ కింద పంపిణీ చేశారని అదేవిధంగా ముదిరాజ్ మత్స్యకార మహిళలకు మొబైల్ క్యాంటీన్లో కోసం హటోలు టెంపుల్ ఇచ్చి మహిళలను కూడా మహారాణులుగా చూడాలని కెసిఆర్ ఆకాంక్షించాడని కానీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షసుడై ముదిరాజ్ మత్స్యకారులను నిండా ఉంచాలని చూస్తున్నాడని బలహీన వర్గాలను అణిచివేస్తూ ఉన్నత వర్గాలకు మొగ్గు చూపుతున్నాడని వారికి పెద్ద పీట వేస్తున్నాడని ముదిరాజ్ మత్స్యకారులు రేవంత్ రెడ్డి కండ్లకు కానరాకుండా అయ్యారని వారు మండిపడ్డారు ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, ఇట్టమేన శ్రీనివాస్, కీసరి పాపయ్య లతోపాటు రాజన్న సిరిసిల్ల టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు గౌరవేని సుమన్, సిద్దిపేట జిల్లా టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా ఇన్చార్జ్ రాగుల రాజు, టిఆర్ఎస్ నాయకులు కొత్త శంకర్, పడిగే లింగం, పెడతనపల్లి నాగరాజ్, కొత్త బాలరాజ్ తదితరులు ఉన్నారు.